క్లుప్తంగా

చెక్కుల పంపిణీ



మహబూబాబాద్: పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రూ 34,85,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 59 మంది లబ్ధిదారులకు ఎంపీ మాలోత్ కవిత అందజేశారు. కార్యక్రమంలో కేఎస్ఎన్‌రెడ్డి, ముత్యం వెంకన్న, మహబూబ్ పాషా, పృథ్వీరాజ్, యుగేందర్ పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి



మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 20వ వార్డు పరిధిలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి రూ.8లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రెయినేజీ పనులకు శుక్రవారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కమిషనర్ టి.ప్రసన్నరాణి, కౌన్సిలర్ జగన్, యాకన్న, ఎలేందర్, విజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. గాంధీపురంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరంను చైర్మన్ సందర్శించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది దుస్తులు చైర్మన్ పంపిణీ చేశారు.

నేటినుంచి బ్రహ్మోత్సవాలు



మహబూబాబాద్ రూరల్: త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామివారి మంగళశాసనాలతో శ్రీవారి అష్టా దశ వార్షిక బ్రహ్మోత్సవాలు మండలంలోని అనంతాద్రిలో శనివారం రాత్రి నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధ రాచార్యులు శుక్రవారం తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ రూరల్: దృష్టిలోపం ఉన్న వారి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహోత్తరమైన కార్యక్రమంలో కంటి వెలుగు అని, ఈ పథకాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. గాలివారిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని చైర్మన్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్‌నాయక్, మరిపెడ పీహెచ్‌సీ వైద్యుడు గుగులోతు రవి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ ఎడెల్లి రామయ్య, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలి



బయ్యారం: వేసవి కాలం వచ్చినందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు సూచించారు. శుక్రవారం బయ్యారంలో ఎంపీపీ మౌనిక అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతి రోజు గ్రామాల్లో నీటి సరఫరా చేయాలని, నీటి లభ్యత లేకుంటే పంచాయతీల్లో ఉన్న ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుపై హర్షం

కొత్తగూడ: బీజేపీ విజయపరంపర కొనసాగుతూనే ఉంటుందని పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ బలరాం, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణ, తిరుపతి, వెంకన్న, మురళి, నరేష్ పాల్గొన్నారు.

మోదీ పాలనకు నిదర్శనం

తొర్రూరు: ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు ప్రధాని మోదీదీ పాలనకు నిదర్శమని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం సమీపంలో పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు కుమార్, నాయకులు మహేష్, రాములు, రామ్మోహన్‌రెడ్డి, రవిబాబు, పూర్ణచందర్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని రాస్తారోకో

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడంపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం పలు పార్టీల ఆధ్వర్యంలో రోడ్డుపై కట్టెల పొయ్యిని వెలిగించి, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. దోర్నకల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాబోయే రోజుల్లో బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బయ్యారం: నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, నాయకులు



దోర్నకల్: రోడ్డుపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే, నాయకులు



నెహ్రూసెంటర్: ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిరసన..



కేసముద్రం: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కురవి: జాతీయ రహదారిపై వంటావార్పుతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దవంగరలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తొర్రూరులో..



గార్లలో..



గూడూరులో..



చిన్నగూడూరులో రోడ్డుపై వంటావార్పు..

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 92 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం బయ్యారంలో ఎమ్మెల్యే హరిప్రియ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, ఎంపీపీ మౌనిక, వైస్ ఎంపీపీ గణేష్, సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శైలజ పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం



కొత్తగూడ: విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సొంతం అవుతుందని బ్రహ్మకుమారి కల్పన అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, అధ్యాపకులు సుమన్, యాకయ్య, బుచ్చయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే

కురవి: బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు రాజోలు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం వి.బాలోజీ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ బి.మహేందర్, పీఈటీ సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఐసీడీఎస్'ను బలహీన పర్చేందుకు కుట్ర

మహబూబాబాద్: ఐసీడీఎస్ రక్షణ కోసం బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని యూనియన్ అధ్యక్ష కార్యదర్శి స్వరూప, సరోజ సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆకుల రాజు, ఉపేందర్ అన్నారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ వ్యవస్థను బలహీన పర్చేందుకు కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాడ్యూటీ చట్టంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు పెంచాలన్నారు. రక్తహీనత మాతా శిశువుల మరణాలు తగ్గాయంటే అంగన్‌వాడీల సేవల వలనేనన్నారు. అంగన్‌వాడీలకు రూ 26,000 వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాగన్న, శివకుమార్, జ్యోతి, స్నేహ బిందు, తిరుపతమ్మ, మల్లికాంబ, సుజాత, జ్యోతి, సులోచన, రమాదేవి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రభుత్వంపై సర్పంచ్‌ల నిరసన గళం



ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పలు విధానాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచుల తోపాటు కొందరు ఎంపీటీసీలు నిరసనగళం విప్పారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ మౌనిక అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు బకాయిలు ఉండడంతోపాటు ఎస్టీల్లో ఇతర కులాలను కలపడంను నిరసిస్తూ సర్పంచులతోపాటు పలువురు ఎంపీటీసీలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడారు. నెలల తరబడి బిల్లులు రాకపోవటంతో తాము అప్పులపాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో అధికార పార్టీకి చెందిన సర్పంచులు, ఒక ఎంపీటీసీ ఉండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రజలపై భారం మోపడం సరికాదు

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 59 ద్వారా పేదలపై మోయలేని లక్షల భారం మోపటం సరికాదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలో పేదల ఇళ్లకు 59 ద్వారా రూ.లక్షలు చెల్లించాలని నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఇంటి యజమానులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం 58 జీఓ ద్వారా దరఖాస్తు చేసుకుంటే జీఓ నంబర్ 59 ద్వారా లక్షల రూపాయలు చెల్లించాలని నోటీసులు పంపించారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి భారాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, వెంకన్న, సాంబలక్ష్మి, పాల్, మహమూద్, బాధితులు ఐలమ్మ, నరేష్, నరేందర్, లక్ష్మి నర్సు, జమున, సుజాత, రాములు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు, బాధితులు

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు



బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా జరిగాయి. వేదమంత్రాలు, ప్రజల హర్షధ్వానాల నడుమ బొడ్రాయియి, ఆంజనేయస్వామి, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ జరిగింది. ప్రతిష్ఠ జరిగిన మూడు ప్రాంతాల్లో గ్రామస్తులు నవధాన్యాలు, ముత్యాలు, పగడాలు, బంగారంతో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహిళలు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి బోనాలు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, ఎంపీ మాలోత్ కవిత, డీఎస్ రవిచంద్ర పూజలు నిర్వహించగా నిర్వాహక కమిటీ ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నున్నా రమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు చేరెడ్డి బిక్షంరెడ్డి, సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



కురవి: ఆశ్రమ ఉన్నత పాఠశాలలో..



పెద్దవంగర: చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

కురవి/పెద్దవంగర/తొర్రూరు రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, తొర్రూరు రూరల్‌లోని వెలికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) క్లస్టర్ పరిధిలోని పెద్దతండా గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను ఏఈఓ మాలోత్ రమేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట రక్షణ కోసం సలహాలు, సూచనలిచ్చారు. మొక్క జొన్న పంటలో నత్రజని ఎరువును దఫాదఫాలుగా 1/3వంతు దుక్కిలో, 1/3వంతు పైరు మోకాలు ఎత్తులో ఉన్నప్పుడు, 1/3వంతు పూత దశలో ఉన్నప్పుడు వాడుకోవాలని సూచించారు.

ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

కేసముద్రం: మార్కెట్‌లో పనిచేసే హమాలీ, కూలీ కార్మికుల లైసెన్స్‌లపై ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, బాబు, వెంకన్న, రాజు, వెంకన్న, నర్సయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కురవి: తండాల్లోని అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చి అభివృద్ధి చేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీరోలు మండలం కాంపల్లి శివారు సక్రాంనాయక్ తండా జీపీలో మంత్రి సత్యవతిరాథోడ్ తన సీడీఎఫ్ నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరు చేయడంతో సీసీ రోడ్డు పనులకు జెడ్పీటీసీ వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, జగదీష్, నరహరి, నెహ్రూనాయక్, బుజ్జి, మంచ్యా సర్పంచ్‌లు బానోత్ అచ్చమ్మ, బోడ శ్రీను, ఉప సర్పంచ్ ఈశ్వర్ పాల్గొన్నారు.

గార్ల: మండలంలోని బాలాజీతండా పంచాయతీ నగరం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఆర్.శంకర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సారమ్మ, సుజాత, ప్రవీణ్, ఎర్రయ్య, బాబు, నాగేశ్వరరావు,కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.



కురవి: రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

చిన్నగూడూరు: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తొమ్మిదో వార్డులో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్ మల్లయ్య, వైస్ ఎంపీపీ వీరన్న ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

టీజీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కిషన్



కురవి: ఇటీవల మిర్యాలగూడలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలో కురవి మండలం బలపాల శివారు లింగ్యాతండా గ్రామానికి చెందిన మాలోత్ కిషన్‌నాయక్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు కిషన్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కమిటీ సభ్యుడిగా హరినాయక్




గార్ల: తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా గార్ల మండలం ముత్తితండాకు చెందిన భూక్యా హరినాయక్ ఎన్నికయ్యాడు.

మహిళా సదస్సును విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5న నిర్వహించే మహిళా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో టీపీటీఎఫ్ నాయకులు ఉపేందర్, విద్యాసాగర్, గోవర్ధన్, రాజు, యాకయ్య, రఫి, కార్తీక్, సర్వర్ పాల్గొన్నారు.

ఎస్సైగా రాజు



పెద్దవంగర: పెద్దవంగర నూతన ఎస్సైగా పి.రాజు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన తొర్రూరు సెకండ్ ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై ఎస్కే రియాజ్ పాషా బదిలీ అయ్యారు

ముందస్తు చర్యలు చేపట్టాలి

గార్ల: వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం మండల నాయకులు ఎం.గిరిప్రసాద్ శుక్రవారం డిమాండ్ చేశారు.

జయప్రదం చేయాలి

బయ్యారం: ఏప్రిల్ 2,3 తేదీల్లో భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో నిర్వహించనున్న ఇఫ్టూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు మదార్ పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాంసింగ్, వీరభద్రం, శ్రీరాములు, స్వరూప, శంకర్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మహబూబాబాద్ అర్బన్: అనంతారంలోని గ్రామ పంచాయతీ పునర్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలో అనంతారం 5వార్డులో ఉన్న గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి శ్రీనివాస్, ఏతం సురేష్ పాల్గొన్నారు.

మనువాదాన్ని వ్యతిరేకించాలి

కురవి: పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదాన్ని మహిళలు వ్యతిరేకించాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూయక్క అన్నారు. శుక్రవారం కురవిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పద్మ, రజిత, నాగరాణి, స్రవంతి, సంధ్య, ఉమా, వెంకటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

పది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

కేసముద్రం: మండలంలోని శ్రీవివేకవర్ధినీ హైస్కూల్‌తోపాటు, పలు పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాశ్, సింహాద్రి, ఉమేష్, ఉమాపతి పాల్గొన్నారు.

10న టాలెంట్ టెస్ట్

నర్సింహులపేట: విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 10న నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు పట్ల మధు శుక్రవారం తెలిపారు.

ఎంపీ పరామర్శ..

కురవి: మండల కేంద్రంలో జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అమ్మమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ మేరకు ఎంపీ మాలోత్ కవిత శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, తోటలాలయ్య, రవినాయక్, రాజునాయక్, తుకారంనాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గరుడ ప్రతిష్ఠ, ధ్వజారోహణం

మహబూబాబాద్ రూరల్: శ్రీరుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి (శ్రీవారి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మి నారాయణాచార్యులు ఆధ్వర్యంలో సహ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం, సాయంత్రం నిత్యహోమాలు జరుగుతాయని తెలిపారు.

12 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత



మరిపెడ రూరల్: సారా తయారీకి వినియోగించే 12క్వింటాళ్ల నల్లబెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో మండలంలోని ఉల్లెపల్లి-విస్సంపల్లి గ్రామాల మధ్య దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై మధు తెలిపారు. ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తనిఖీల్లో బోలెరో వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 24 బస్తాల్లో ఉన్న 12 క్వింటాళ్ల నల్లబెల్లాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో మండలంలోని బాల్యతండాకు చెందిన బానోతు సంతోష్, భూక్య తండా జీపీ పరిధిలోని గుట్టకింది తండాకు చెందిన రవిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది సంజీవరావు, సత్యప్రసాద్, శ్రవణ్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

ఉత్తములుగా గుర్తింపు తెచ్చుకోవాలి

గూడూరు: పది, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో రాణించి ఉత్తమ బాలికలుగా గుర్తింపు తెచ్చుకోవాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పదో తరగతి, ఇంటర్ బాలికల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు మందుల ప్రవీణ్ పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడ వసంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి ఉన్నతంగా ఎదగాలి



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదిగి కళాశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలకు తీసుకరావాలని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని కిరాణ వర్తక సంఘం భవనంలో శుక్రవారం నలంద జూనియర్ కళాశాల ఫేర్‌వల్ డే కార్యక్రమానికి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, వడుప్సా బాధ్యులు పరమాత్మచారి జిల్లా పోస్టల్ అధికారి సుధాకర్, ప్రిన్సిపాల్స్ శ్రీపాల్‌రెడ్డి, కృష్ణప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫేర్‌వల్‌డే వేడుకలు నిర్వహించారు.